# గ్రీవెన్స్ డే...

**బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు...**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా తేదీ 17 3 2025 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిశీలించారు ఈసందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన విద్యాసాగర్ రావు



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ షోడశ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులకు గొల్లపల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో కలవగా వారిని ఆప్యాయంగా పలకరించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆల్ ది బెస్ట్ చెప్పారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తో పాటు మెట్పల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయిరెడ్డి నాయకులు పడాల నారాయణ గౌడ్ రేగుల మోహన్ గొల్లపల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయునిలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి...

**ప్రజావాణి ఫిర్యాదులు :35**

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**





జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలసి కలెక్టర్ బి సత్యప్రసాద్ స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డీఓ లు మధు సుధన్ జివాకర్ రెడ్డి కలెక్టరేట్ ఏఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు తహసీల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అష్టలక్ష్మి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయ షోడశ వార్షికోత్సవంలో (17వ వార్షికోత్సవం) భాగంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు ఈ సందర్భంగా యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనాన్ని అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తో పాటు మెట్ పల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయిరెడ్డి నాయకులు ఎలిశెట్టి భూమారెడ్డి పడాల నారాయణ గౌడ్ చింతామణి ప్రభు రేగుల మోహన్ చిలుక గంగాధర్ ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపేరంబదూరి శ్రీనివాస్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**





జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు తహసిల్దార్లు అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలసి సమీక్ష నిర్వహించారు ఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న అన్ని దరఖాస్తు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ధరణి దరఖాస్తులు ఇప్పటి నుండి ప్రతి ధరణి దరఖాస్తులు సంబంధించిన ఏ దరఖాస్తు అయిన 10 రోజుల లోపు వెను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డీవోలు మధు సుధన్ జివాకర్ రెడ్డి తహసీల్దార్లు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందుతున్న హోం గార్డ్ రాములు...

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు...**

**జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములు ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పూలమాల వేసి మెమొంటోను అందజేసి శాలువలతో సన్మానించారు పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పని చేసి అందరి మన్ననలను పొందాలని వారికి ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన రాములు సేవను మరువమని పదవీ విరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చుననీ ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు ఆర్ఐ కిరణ్ కుమార్ ఆర్ఎస్ఐ సుమన్ పాల్గొన్నారు

# కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు...

**మూడవరోజు పంచసూక్త హవనం...**



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ షోడశ (17వ) బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం 3వ రోజు ఉదయం సుప్రభాత సేవ నిత్యారాధన శాత్తుమూరై శాంతిపాఠం చతు స్థానార్చన నిత్య హవనం పంచసూక్త హవనం పూర్ణాహుతి తీర్థ గోష్టి కార్యక్రమాలు యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీకాంతాచార్యులు బాలాజీ స్వామి వరం వాసుదేవాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరంబదూరి శ్రీనివాస్ ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ ఉప్పులూరి రాఘవులు చిలుక గంగాధర్ రేగుల మోహన్ కాలనీ వాసులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉద్యోగికి సన్మానం

జన్నారం,మార్చ్ 17(వుదయం విలేకరి) పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉద్యోగిని జన్నారం గ్రామ మాజీ నాయకులు సన్మానించారు. ఆ గ్రామానికి చెందిన ఎండీ.ముజిభోద్దిన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నుండి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం రోజున ఉదయం జన్నారం గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ జంగం రవి, యశోద భాస్కర్, ఎండీ హాజరొద్దీన్, కోదురుపాక నరేష్, రాసమళ్ళ మునిందర్ గౌడ్, జంగం మల్లేష్ లు ఆయనకు శాలువా కప్పి పూలమాలవేసి మిఠాయి తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని కోరుతూ ముజీబొద్దీన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# జాల లో చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, మార్చి 17 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన చెవిటి ప్రభాకర్ (35) ఆదివారం రాత్రి బైక్ పై వెళ్తూ చెట్టుకు ఢీకొని మృతి చెందాడు. గ్రామం నుండి సమీప దేవాలయానికి బైక్ పై వెళుతున్న క్రమంలో ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగింది. తలకు బలమైన గాయం తగలడంతో అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. హోలీ పనిచేసుకొని జీవిస్తున్నట్లు గ్రామస్తులు చెప్పారు.

# 19న కొత్తపల్లి వారపు సంత వేలం

బెల్లంపల్లి, మార్చి17 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం కొత్తపల్లి పంచాయతీలోని వారపు సంత వేలం పాట మార్చి 19న బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పంచాయతీ పరిధిలో నిర్వహించే మేకలు, కూరగాయల వార సంతలకు వేలం నిర్వహించనున్నట్లు సెక్రటరీ లక్ష్మణ్, సోమవారం ఒక ప్రకటన లో వెల్లడించారు. 2025 – 26లో మేకల సంతకు రూ. 50 వేలు, కూరగాయల సంతకు25,000 వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.



# ఆహ్వాన పత్రిక అందజేత...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి వార్షికోత్సవ కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు అందజేసిన జగిత్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ...



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) ఎండాకాలం నేపథ్యంలో ఆర్టిసి డ్రైవర్లు కండక్టర్లు మిగతా సిబ్బంది ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ నీ సోమవారం కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ప్రారంభించారు ఆర్టీసీ ఉద్యోగులు రోజంతా బస్సుల్లో వేడి వాతావరణంలో తిరుగుతుంటారు కాబట్టి వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్దేశంతో మజ్జిగ ప్యాకెట్లను అందించడం జరిగిందని డిపో మేనేజర్ మనోహర్ పేర్కొన్నారు ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సుపరెండెంట్ లక్ష్మయ్య అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ సాదిక్ ఆలీ కార్యాలయ సుపరెండెంట్ గంగారాం ఆఫీస్ డిప్యూటీ సుపరెండెంట్ ఫైనాన్స్ బాబు సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సాగర్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ..

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) శ్రీ భక్త మార్కండేయ దేవాలయం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు శ్రీ భక్త మార్కండేయ దేవాల పద్మశాలి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అష్టలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో గొల్లపల్లి మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా పెన్నులు ఎగ్జామ్స్ ప్యాడ్ లు విద్యాలక్ష్మి అమ్మవారి దగ్గర ఉంచి శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన నాయకులు

బాల్కొండ, మార్చి17(వుదయం ప్రతినిధి): వర్ని మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలో పేదింటి కుటుంబానికి చెందిన వడ్ల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం బీజేపీ నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి పిల్లల చదువుకు కావలసిన సహాయాన్ని కోనేరు శశాంక్ ట్రస్ట్ ద్వారా అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ పార్టీ మండల అధ్యక్షుడు హరికృష్ణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరెంట్స్ కు గుర్తింపు తేవాలి.



యాదాద్రి భువనగిరి/రాజాపేట మార్చి 17 వుదయం ప్రతినిధి:రాజాపేట మండలం నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం సబ్జెక్టు ఉపాధ్యాయులు వారి విషయాల గురించి పరీక్షల్లో ప్రశ్నలకు ఎలా జవాబులు రాయాలనే విషయాలను వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్, ఎం శ్రీనివాసరెడ్డి, ఆర్.రాధా రాణి, మహిపాల్ రెడ్డి,ఆర్.మధుసూదన్, ఎస్. వీరస్వామి, పి. సరోజ లు పాల్గొన్నారు.

# శేషగిరిరావు దశ దిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



మధిర మార్చి 17 (వుదయం ప్రతినిధి) మధిర మండలం అల్లినగరం వాస్తవ్యులు వాసిరెడ్డి శేషగిరిరావు దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు సూర్యదేవర హనుమంతరావు, రావిరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యలోనే ఆగిపోయిన మోరి నిర్మాణం...

**అసంపూర్తిగా ఉన్న మోరి నిర్మాణం ద్వారా దుకాణదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందు...**
**త్వరగా మోరి నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తొలగించాలంటూ ప్రార్థన...**



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఎన్హెచ్ 63 తిలక్ రోడ్డులో ఆనుకొని ఓ పెద్ద మోరి నిర్మాణాన్ని మధ్యలోనే వదిలేశారు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అక్కడి దుకాణ సముదాయాలకు తీవ్ర అడ్డంకీగా మారింది ఆ మోరి ద్వారా దుర్వాసన దోమలతో పాటు ఎవరెవరో వచ్చి ఆ పెద్ద మోరీలో చేత్తవేస్తున్నారు అక్కడి వ్యాపారస్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గతంలో ఓ వ్యక్తి మద్యం తాగి ఆ మోరీలో పడిపోయారు ఆ మోరి పనులు గత ఐదు సంవత్సరాల క్రితం రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టేటప్పుడు మోరి నిర్మించాల్సి ఉండే కానీ తర్వాత నిర్మాణం చేపడతామని చెప్పి వదిలేశారు అప్పటి నుండి ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లోనే ఉంది ప్రస్తుతం మున్సిపల్ అధికారులు మాత్రం హౌజ్ టాక్స్ లు కట్టమని ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు లేదంటే దుకాణాలకు తాళాలు వేసి సీజ్ చేస్తామంటున్నారు కానీ మున్సిపల్ అధికారులు చేసే అభివృద్ధికి పనులకు మాత్రం ప్రజలు నోచుకోవడం లేదు ఇప్పటికైనా ఇట్టి విషయం పత్రిక ద్వారా ప్రభుత్వానికి చేరుతుందని ప్రార్థిస్తున్నట్లు స్థానిక ప్రజలు కోరుతున్నారు

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



జన్నారం, మార్చ్ 17(వుదయం విలేకరి) పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జన్నారం మండల విద్యాధికారి ఎన్. విజయకుమార్ తెలిపారు.సోమవారం రోజన ఆయన మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర),జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల), లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం ఈ మూడు పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఆ సెంటర్లలో మొత్తం 620 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా దీనికోసం ముగ్గురు చొప్పున సూపరిండెంట్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 32 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు.

# నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు...



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి ఉగాది ఉత్సవ వసంత నవరాత్రి ఉత్సవాలు తేదీ 30 3 2025 నుండి 6 4 2025 శ్రీరామ కళ్యాణం 7 4 2025 శ్రీరామ పట్టాభిషేకం లోక కళ్యాణం కొరకై శ్రీ సుదర్శన దండి స్వామి అఖిల భారత దండి పీఠాధీశ్వరుల సూచన మేరకు కార్యక్రమాలు నిర్వహించబడును ఇట్టి కార్యక్రమమునకు కోరుట్ల పట్టణ భక్తులను పిలిచారు అందరి ఆలోచన మేరకు శ్రీ సీతారామ ఆలయ అధ్యక్షులు వనతడుపుల మురళి కార్యవర్గంతో చర్చించి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయబడింది ఇందులో భాగంగా నూతన ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఈసారి అనిల్ హరిహర కమిటీ అధ్యక్షులు జక్కుల ప్రసాద్ ఆండాల్ సేవా కమిటీ అధ్యక్షులు కోటా కృష్ణ రాజరాజేశ్వరి సేవా కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల లక్ష్మి లను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు విచ్చేసి ఆ శ్రీరామచంద్ర ప్రభువును శివ పంచాయతన స్వాములను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతోపాటు శ్రీరామ దేవాలయ అధ్యక్షులు నూతన ఉత్సవ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన వట్టెం వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలు



నాగర్ కర్నూల్ మార్చి 17(వుదయం ప్రతినిధి) ఈ నెల12వ తేది నుండి వారం రోజులపాటుగా వైభవంగా జరుగుతున్న వట్టెం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నాడు పలు ప్రత్యేక కార్యక్రమాలతో ముగిశాయి. మిన్నపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వేరే మూర్తులైన బ్రాహ్మణులు చే ప్రాతరారాదన, చతుస్తానార్చన, సేవాకాలం,హెూమం, రాజభోగం,పూర్ణాహుతి అనంతరం నవకలశ స్నపన చక్రతీర్థం అత్యంత శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది.యజ్ఞఆచార్యులు శ్రీమద్వాదుల సముద్రాల శ్రీమన్నారాయణ,శ్రీకర్, శేషశాయి, రంగనాధ్, ప్రసాద్,నరసింహాచార్యులు,నవీన్,తివారీ తదితర అర్చక బృందం ఆద్వర్యంలో స్వామివారి పుష్కరిణిలో ఉత్సవమూర్తులకు,శంఖు చక్ర నామాలకు చక్రస్నానం చేయించారు. కార్యక్రమంలో సందడి ప్రతాప్ రెడ్డి,దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత నరసింహ రెడ్డి, సందడి రాంచంద్రారెడ్డి, బండారు రాజశేఖర్, కొర్రా చంద్రా రెడ్డి,గుబ్బ సత్యం,నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కరాచారి, వికాసతరంగిని సభ్యులు , తదితరులు పాల్గొన్నారు. చివరగా సోమవారం రాత్రి పల్లకిసేవ,ఆచార్యులకు సన్మానంతో స్వామి వారి 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి.

# వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల మార్చి 17(వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్య కిరణ్ మై ఆధ్వర్యంలో సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం లో జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ చేతుల మీదుగా హీట్ రిలేటెడ్ ఇల్ నెస్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజలు సరిపడా నీరు త్రాగాలని, సూర్యరశ్మి నేరుగా పడకుండగా జాగ్రత్త వహించాలని, మధ్యాహ్నం 12 నుండి 4 గంటల మధ్య ఇంటిలోనే ఉండటం మంచిదని తెలిపారు. జిల్లాలో కోఆర్డినేషన్ కమిటీ ఉంటుందని అందులో అందరూ జిల్లా అధికారులు ఉంటారని తెలిపారు. ఇందులో అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ పనిచెయ్యాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యా కిరణ్ మై, డాక్టర్ ప్రసూనారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, డి వి ఎల్ ఎం నరేంద్రబాబు, జిల్లా ఎన్ సి డి కోఆర్డినేటర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు ప్రతిభతో ఏ లక్ష్యమైనా సాధించవచ్చు

## – డిఇఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ మార్చి 17(వుదయం ప్రతినిధి)బాలికలు తమ ప్రతిభను పట్టుదల, నిరంతర శ్రమ, దృఢసంకల్పం పెంపొందించుకుంటే, జీవితంలో ఏ లక్ష్యమైనా సాధించగలరని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.....బాలిక విద్యను. బలోపేతం చేయడమే కేజీబీవీల లక్ష్యం అని, అందుకు అనుగుణంగానే జిల్లా కేజీబీవీల్లో చదువుతున్న బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని, మరింత ప్రతిభను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరమని అన్నారు. కస్తూరిబా పాఠశాలలో బాలిక విద్యాభివృద్ధికి పాఠశాలలుగా అభివృద్ధి చెందుతున్నట్లు డిఇఓ తెలిపారు. ప్రతి సంవత్సరం 100 శాతం ఫలితాలను సాధిస్తున్న ఈ కేజిబివి, ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని డిఇఓ ఆకాంక్షించారు. డిఇఓ తమ విద్యాభ్యాసం, సాధన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, "కలలు కనే ప్రతి ఒక్కరూ వాటిని నిజం చేసుకునే ధైర్యం, పట్టుదల కలిగి ఉండాలన్నారు.మీరు ఎక్కడి నుండి వచ్చారో కాదు, మీ లక్ష్యం ఎంత గొప్పదో, దాని కోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. బాలికలు చదువులో మాత్రమే కాకుండా, క్రీడలు, శారీరక విద్య, మౌలిక నైపుణ్యాల్లో కూడా అభివృద్ధి సాధించాలని డిఇఓఈ సందర్భంగా సూచించారు. ఇప్పటి తరం విద్యార్థులు ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని, 10వ తరగతి, 12వ తరగతిలో విఫలమయ్యారని నిరాశకు లోనవ్వడం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఓటమిని స్వీకరించి, దాన్ని సవాల్‌గా తీసుకొని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి తాజా సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా విద్యలో మరింత ఉత్తమంగా రాణించవచ్చని సూచించారు.తల్లిదండ్రులు బాలికల ప్రతిభను గుర్తించి, వారి అభివృద్ధికి అండగా నిలవాలని డిఇఓ సూచించారు. సరైన ప్రోత్సాహం అందించడంతో విద్యార్థినిల సమగ్రంగా ఎదిగి విజయాన్ని సాధించగలరని తెలిపారు. అనంతరం వివిధ క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపించిన బాలికలకు మెమెంటో అందజేశారు.

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినిలకు పెన్నులు, ప్యాడ్లును డీఈవో అందజేశారు.పదో తరగతి పరీక్షలను మంచిగా రాసి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కస్తూరిబా బాలిక విద్యాలయ విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని సుజాత, కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.

**పెండింగ్ డి ఏ లు వెంటనే చెల్లించాలి.**
**పిఆర్సి ని తక్షణం అమలు చేయాలి: యు టీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి**



మధిర మార్చి 15 (వుదయం ప్రతినిధి)ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ. వినోద్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలలో గెలిచిన తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని, ఆనాటి కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేశారని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న డి ఏ లలో మూడు డిఏలను వెంటనే చెల్లిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని, పి ఆర్ సి ని అమలు చేస్తామని, ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని, 317 జీవో సంబంధిత సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శాసనసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం డీఏ లు ఇచ్చే పరిస్థితిలో లేమని నెలవారి జీతాల చెల్లింపులకే నానా ఇబ్బందులు పడుతున్నామని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందువలన, ఆర్థిక పరిస్థితి సరిగా లేనందువలన డిఏలు చెల్లించలేకపోతున్నామని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని వారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని ఉద్యోగ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చి ఆ హామీలను ఇప్పుడు నెరవేర్చడం కష్టమని స్వయంగా ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు కీలక భూమి పోషిస్తారని రాష్ట్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి సరికాదని, సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ మరియు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తవుతున్నా ఉద్యోగ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించకపోవడం వలన నైరాశ్యంలో ఉన్నారని ,ఇప్పటికే రాష్ట్ర జేఏసీ ఏప్రిల్ ఒకటి నుంచి ఆందోళనకు పిలుపునిచ్చిందని ఈ ఆందోళనలు మరింత తీవ్రతరం కాకముందే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష, కార్యదర్శులు బండారు నాగరాజు, ఇర్రి వీరయ్య, కోశాధికారి బైర్ల చెన్నయ్య, మండల కార్యదర్శి మరియు ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మధిర మండల కన్వీనర్ మల్లా రాజు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ న్యాయవాది గా కాకిరాల నర్సింహారావు నియామకం!

## – ప్రభుత్వ న్యాయవాదిని శాలువాతో సన్మానించిన పిపిసి లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్



వరంగల్, మార్చి 17(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం సోమవారం హనుమకొండ జిల్లా కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిగా కాకిరాల నర్సింహారావు ను నియమిస్తూ లా సెక్రటరీ రెండ్ల తిరుపతి న్యాయ శాఖ వ్యవహారాలు , న్యాయాపాలన తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. నర్సింహా రావు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కుందూరు సోమారం గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన కాకిరాల రామారావు అనసూయమ్మ దంపతులకు ప్రథమ సంతానంగా 1967 లో జన్మించారు నరసింహ రావు. చినప్పటి నుండే న్యాయవాది వృత్తి లోకి రావాలనే పట్టుదలతో 1992 లో ఆంధ్రా యూనివర్సిటీ నుండి గోల్డ్ మెడల్ తో లా పట్టాను పొందారు, ఎల్ ఎల్ ఎం కాకతీయ యూనివర్సిటీ లో పాస్ అయ్యి గత 33 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. సివిల్ కేసుల వాదనలో నర్సింహారావు ను మించిన వారు లేరు. ఆయన వాదనలు వినేందుకు జూనియర్ న్యాయవాదులు తహ తహలాడుతారు. గతంలో నిట్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు స్టాండింగ్ కౌన్సిల్ గా పని చేసిన అనుభవం ఉండటం తో ఆయనను తెలంగాణ ప్రభుత్వ హనుమకొండ జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా నియమించారు. ఆయన నియామకం పట్ల టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్, నల్లా మహాత్మ ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది హన్మకొండ కోర్టు , వరంగల్ కోర్టు ప్రభుత్వ తాత్కాలిక న్యాయవాది పోతరాజు రవి, పూర్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుర్రాల వినోద్ కుమార్, తదితరులు పాల్గొని శాలువాతో

# ఆశ వర్కర్లకు వేతనం పెంచాలని అయిజ తహాశీల్దార్ ఎన్ జ్యోతి కి వినతి పత్రం



అలంపూర్ మార్చి17(వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో తహాసీల్దార్ ఆఫీస్ నందు సోమవారం ఆశ వర్కర్లు నిరసన తెలుపుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం 18000 వేలు జీతం నిర్ణయించాలని, ప్రమోషన్, పిఎఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ అయిజ తహశీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలో ఉండే ఆశ కార్యకర్తలు అందరూ తెలంగాణ రాష్ట్రంలో ఉండే ఆశ వర్కర్లకు నెల వేతనం 18000/లు ఇవ్వాలని ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేసామని అన్నారు. సమ్మె సందర్భంగా (09-10-2023న హైదరాబాద్ కోఠి కమిషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించాము అని గుర్తు చేశారు.
ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస రావు ఆశ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఆశ వర్కర్ల సమస్య పరిష్కారం కోసం ఐఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు అందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఆనాడు హామీ ఇచ్చారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశ వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించుకున్నారు. వీటితోపాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో ఆశ వర్కర్లకు వేతనం పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2024 ఫిబ్రవరి 9న జులై 30న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు ఆశల ధర్నా చర్చల సందర్భంగా ఆరోగ్య శాఖ కమిషనర్ స్పందిస్తూ 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తామని, రిటర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు కూడా ఇస్తామని టార్గెట్స్ రద్దు చేస్తామని ఆరోజు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వం పరిష్కార కోసం కృషి చేస్తామని తేలిపారు. హామీలను ప్రింటెడ్ రిజిస్టర్స్ ఇచ్చారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కూడా ఆశా వర్కర్ల ప్రస్తావన లేవనెత్తాలని నియోజకవర్గ శాసనసభ్యులను ఆశా వర్కర్లు కోరుతున్నారు. వెంటనే ఆశ వర్కర్లకు ప్రభుత్వం వేతనం పెంచి ఆదుకోవాలని ఆశ వర్కర్లు తెలియజేశారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మార్చడం తగదు...

## వాసవి యువసేన అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్..





నాగర్ కర్నూల్ మార్చి 17(వుదయం ప్రతినిధి) వాసవి యువసేన ఆధ్వర్యంలో సోమవారం నాడు జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ దగ్గర మహాత్మా గాంధీకి పూలమాలతో సత్కరించి మెమరండం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఈ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు యధావిధిగా కొనసాగించాలని వారి యొక్క ఆలోచనను మార్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు క్యాబినెట్ మినిస్టర్లకు కోరడం జరిగింది. ఇదే విధంగా ర్యాలీగా బయలుదేరి జాయింట్ కలెక్టర్ మెమరండం అందజేశారు వాసవి యువసేన అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, శ్రీనివాసులు డివీ నారాయణ, సంబు పాండు, ప్రసాద్ మాట్లాడుతూ కేవలం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరువల్ల వచ్చిన ఇబ్బంది ఏమి, ఎన్టీఆర్ పార్క్, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట, అనేకమంది వ్యక్తులవి పేర్లతో పార్కులు యూనివర్సిటీలు ,కాలేజీలు, హాస్పిటల్స్, వందల ,వేల సంఖ్యలో ఉన్నాయి,, మరి వాటిని మార్చే ధైర్యం ఉందా, ట్యాంక్ బండి మీద ఉన్న విగ్రహాలను మార్చె ధైర్యం ఉందా, దయచేసి ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకోండి. తిరిగి యధావిధి స్థానంలో తెలుగుయూనివర్సిటీ పేరును కొనసాగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి యువసేన సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగింది. లేనియెడల మేము వివిధ మార్గాల ద్వారా నిరసనను బలంగా తెలియజేయడం జరుగుతుంది/ఈ కార్యక్రమంలో వాసవి యువజన సభ్యులుబిళ్ళ కంటినందు, బాదం పరమేష్, కంచర్ల శ్యామ్, మిరియాల సంతోష్ కుమార్, సాయి రాజా , శివ్ కుమార్,బల్సాని అనిల్,, ప్రసాద్ సెట్, రామ్మోహన్ ,అకీమ్ భరత్, కిషోర్ సంబు పాండు, బాలేశ్వరయ్య, వనపట్ల శ్రీనివాసులు, మిడి దిడ్డి నరేష్,ఐడియా రమణ , గంధంరాజు, ధరణి శ్రీనివాసులు, సతీష్, శ్యాంసుందర్ గార్లు పాల్గొనడం జరిగింది

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

## జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి



నాగర్ కర్నూల్ మార్చి17(వుదయం ప్రతినిధి)జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విద్యార్థుల సమగ్ర కంటి పరీక్షల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని తాడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాలలో సోమవారం నాడు దృష్టిలోపం గుర్తించిన విద్యార్థులకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల ( కళ్ళజోళ్ళ) పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం కింద రెండు విడతలుగాజిల్లాలోని 5 వ తరగతి నుండి 12వ తరగతి వరకు 50,780 నుండి విద్యార్థులను కంటి దృష్టిని పరీక్షించి 1893 విద్యార్థిని విద్యార్థులకు దృష్టి లోపాలు ఉన్నట్టు గుర్తించారు. దృష్టిలోపమున్న విద్యార్థులను మరల నాగర్ కర్నూల్, అచ్చంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రులలోని కంటి వైద్య నిపుణులచే దృష్టిలోపాలు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు మళ్లీ పరీక్షలు చేయించారని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధి కారిణి డాక్టర్ కె.వి.స్వరాజ్య లక్ష్మి తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాకు మొదటి విడతగా 891 కంటి అద్దాలు వచ్చాయి,వీటిని ఆర్.బి.ఎస్.కే,మొబైల్ హెల్త్ టీముల ద్వారా పాఠశాలలకు పంపించి విద్యార్థులకు అందజేస్తారు. తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19,కేజీబీవీ పాఠశాలలో 14 విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. కంటి అద్దాలను రెండు చేతులతో ఏ విధంగా ధరించాలి,తీయాలి, గీతలు పడకుండా ఏ విధంగా చూసుకోవాలి, ఎల్లప్పుడూ కంటి అద్దాలను ధరించాలని అని విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులకు ఏవైనా దృష్టిలోపాలు ,కంటి సమస్యలు ఉంటే వెంటనే ఉపాధ్యాయుల ద్వారా ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని డి ఎం హెచ్ ఓ పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. రవికుమార్ నాయక్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరామ్,ఆర్ బి. ఎస్.కె వైద్యాధికారులు, నేత్రాధికారులు వెంకటస్వామి,కొత్త బాలాజీ, ఆరోగ్య విస్తీర్ణ అధికారి గుంపుల విజయ్ కుమార్,తాడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణ సిబ్బంది,కుమార్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్



కొండపాక మార్చి17(వుదయం ప్రతినిధి): ఆరు కాలం కష్టపడి సేద్యం చేస్తూ, పంటలు పండితే బతుకులు మారుతాయనే ఆశతో అప్పు చేసి మరి వరి నాట్లు వేసిన రైతులకు అడియాసే మిగులుతుంది, మార్చి నెలలోనే ఎండలు అధికం అవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావుల్లో నీరు తగ్గి పొలాలు ఎండిపోతున్నాయని, దానికి తోడు సరైన కరెంటు అందించడం లేదు ఈ ప్రభుత్వమని మండిపడ్డారు సిపిఎం నాయకులు. సోమవారం రోజు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెలికట్ట,విశ్వనాథ్ పల్లి, అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న సాగర్ డ్యాం తలాపుకు ఉన్న కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక నాయకులకు, ఇరిగేషన్ అధికారులకు ముందు చూపు లేకపోవడం వల్ల ఈ దుస్థితి నెలకొంది అన్నారు. మల్లన్న సాగర్ కు అత్యంత సమీపంలో ఉన్న కొండపాక మండలంలో వరి పంటలు ఎండిపోతున్నాయని, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు కళ్ళు తెరిచి తపస్ పల్లి డి ఫోర్ కెనాల్ ద్వారా నీటిని మళ్లించి చెరువులు నింపితే రైతులకు కొంత మేరకైనా లాభం చేకూరుతుంది అన్నారు . కొండపాక మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎకరా సాగుకు దాదాపు 30 నుండి 40 వేల రూపాయల పెట్టుబడులు అయ్యాయని, నోటికి వచ్చిన వరి చేను ఎండిపోయి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం జిల్లా నాయకులు మూడోజు కనకాచారి, నాయకులు బర్మ యాదయ్య, కనకయ్య సిఐటియు మండల నాయకులు బర్మ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ముధోల్, మార్చ్17 (వుదయం ప్రతినిధి) లేఔట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నవారు రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామపంచాయతీ ఈఓ అన్వర్ అలీ అన్నారు. ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఈ నెల (మార్చి) 31 లోపు పూర్తి స్థాయి ఎల్.ఆర్.ఎస్ ఫీజుతో పాటు ప్రో-రాటా ఓపెన్ స్పేస్ చార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రిబేటు వర్తింపజేస్తోందని గుర్తు చేశారు. వారికి అవగాహన కల్పించారు. ఫోన్ ల ద్వారా సమాచారం అందించారు. దరఖాస్తుదారులు ఫీజు చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ముందుకు రావాలని కోరారు. మిగితా దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువు లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రిబేటు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని హితవు పలికారు.

# ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ ని కలిసిన జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు, జిల్లా అర్చకదళం



అలంపూర్ మార్చి 17(వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా శాంతినగర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ ను జోగులాంబ గద్వాల జిల్లా ధూప దీప నైవేద్య జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చకదళం సంపత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పట్టు శాలువ పూలమాలతో సత్కరించారు. అనంతరం జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు వారి అర్చక బృందం కలిసి ఇందిరమ్మ ఇల్లు, అర్చకుల సమావేశ%శీ% ఏర్పాటు చేసుకోవటానికి స్థలం , గోశాల నిర్మాణ%శీ% కొరకు, దేవాలయ నిర్మానానికి, అర్చకులకు ప్రభుత్వ పథకాలు ప్రతి అర్చకుడికి అందాలని వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా అర్చక బృందానికి కమిటీ హాల్ కొరకు స్థలం కేటాయించాలని కోరడం జరిగింది. అర్చక భవనం కొరకు, గోశాల నిర్మాణానికి, దేవాలయ నిర్మాణానికి, పూర్తిగా ఒక ఎకరా స్థలాన్ని కేటాయిస్తామని తన సొంత నిధులతో ఐదు లక్షల రూపాయలు, ప్రభుత్వం తరపున ఐదు లక్షలు కేటాయించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అర్చకులకు హామీ ఇవ్వడం జరిగింది. అర్చకులు వారికి పూర్తి సహకారాలు అందించాలని కోరడం జరిగింది. అర్చకులు వారికి శాలువాతో సత్కరించి ఆశీర్వచనం ఇస్తూ వారికి మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగులాంబ జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్,రవి, మహేష్ అశోక్ శేఖర్ స్వామి తిమ్మప్ప వెంకటరామయ్య అడవి స్వామి తిరుమలేష్ వివిధ గ్రామాల అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు ప్రణాళిక



పెద్దవంగర, మార్చి 17 (వుదయం ప్రతినిధి): వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరకు ముందస్తు ప్రణాళిక లో భాగంగా చీఫ్ ఇంజనీర్ ఇంజనీర్ ( %జజు%) మహబూబాద్ జిల్లా సూపరిండెంట్ ఇంజనీరింగ్ నరేష్, %ణజు% మధుసూదన్ , సునీత %ాణజు% సోమవారం వద్దేకొత్తపల్లి %ంబఎ% స్టేషన్ లో వద్దే కొత్తపల్లి సెపరేట్ బ్రేకర్ ఛార్జ్ చేయడం చేశారు. ఇంతకుముందు కోరిపల్లి, వద్దే కొత్తపల్లి గ్రామాలకు కలిసి ఉమ్మడి బ్రేకరు మాత్రమే ఉండేదని అందువల్ల తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతూ ఉండేది. ఫీడర్ కు సపరేట్ బ్రేకర్ వేయడం వల్ల నిరంతర విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు రాబోయే వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా అందించుట కొరకు సబ్ స్టేషన్లలో సపరేటు బ్రేకర్స్ 4 %అశీం% ఏర్పాటు చేయబడ్డాయి. వీటి విలువ దాదాపు 40 లక్షలు ఉంటుందన్నారు . వేసవిలో అధిక లోడును అధిగమించుటకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయబడ్డాయి. లో వోల్టేజ్ని తగ్గించుటకు 11 కెవి లైన్ లో కెపాసిటర్ బ్యాంకులు 3 %అశీం% ఏర్పాటు చేయబడ్డాయి వీటి విలువ సుమారు ఆరు లక్షల దాకా ఉంటుందన్నారు . వేసవిలో విద్యుత్ వినియోగదారులకు నిరంతర మైన ,మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. పోచంపల్లి సబ్ స్టేషన్కు ప్రత్యామ్నాయ 33%ఎజ% ఫీడర్ వద్దే కొత్తపల్లి నుంచి జరుగు పనులను పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో లోని తొర్రూరు, పెద్ద వంగర మండలాలకు చెందిన దాదాపు విద్యుత్ నియంత్రికలకు సామర్థ్యం పెంపు మరియు అదనపు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 11 కెవి ఫీడర్స్ పై లో వోల్టేజ్ సమస్య తీర్చుటకు 100 అంప్స్ పైన ఉన్న ఎనిమిది పీటర్లకు 600 %ెఝుతీ% కెపాసిటర్ బ్యాంకులు 4 %అశీం% కూడా అమరుస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రమాదాలు జరగకుండా నివారించేందుకుగాను తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు నియంత్రికలను ఎత్తు పెంచడం కూడా చేయడం జరుగుతుంది అని తెలిపారు వివిధ దశలలో ఉన్న పనులను ఫిబ్రవరి నాటికి పూర్తి చేసి వచ్చే వేసవికి విద్యుత్ వినియోగదారులకు నిరంతర మరియు మెరుగైన విద్యుత్ సరఫరా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ సూపరిండెంట్ ఇంజనీర్ నరేష్, తొర్రూర్ డివిజన్ పరిధి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ , ఏడి చలపతిరావు, ఏ ఈ రమేష్ బాబు , నిహాల్ సబ్ ఇంజనీర్ పాల్గొన్నారు.

# సేవలు చేసే వారికి ఎల్లవేళలా అండగా నిలుస్తా.

## ఆవోప ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్ మార్చి 17(వుదయం ప్రతినిధి) పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్న ఆవోపా సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో జిల్లా ఆవోప కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలలో అగ్రభాగాన ఉన్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఆవోపా జిల్లా కార్యాలయ భవనానికి స్థలంని కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రస్థాయిలో అనేకమంది పేద విద్యార్థులకు ఆవోప ఆర్థిక సాయం అందించడం హర్షనీయమన్నారు. మా తల్లి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సౌభాగ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూడా సేవలను విస్తృతం చేయడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు

# అంబేద్కర్ విగ్రహం పునః ప్రతిష్టకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ బియం సంతోష్



అలంపూర్ మార్చి 17(వుదయం ప్రతినిధి ) జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అయిజ అఖిలపక్ష కమిటి ఆధర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ బియం సంతోష్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిజ మండల కేంద్రంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్టించుట కొరకు అనుమతి కోరగా దానికి వారు మీరు అక్కడే నూతన విగ్రహాన్ని ప్రతిష్టించుకోవచ్చని విగ్రహానికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయము అందించలేమని మీకు మీరు స్వచ్ఛందంగా విగ్రహాన్ని ప్రతిష్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అయిజ అఖిల పక్ష కమిటీ సభ్యులు నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, దండోరా ఆంజనేయులు, కుర్వ పల్లయ్య, హనుమంతు, మాచర్ల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు పై అసెంబ్లీ లో చర్చించండి

**అంబేద్కర్ అభయహస్తం తక్షణమే అమలు చేయాలి**

**ఎమ్మెల్యే కూనంనేని, కాలేరు వెంకటేష్ లకు దళిత సంఘాల వినతి**





హైదరాబాద్,మార్చి17(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చిన ఎన్నికల హమిలను అధికారం లోకి రాగానె విస్మరించినందున ఎన్నికల హమిల పై అసెంబ్లీ లో చర్చించాలని దళిత సంఘాలు సోమవారం హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్లలో సిపిఐ శాసనపక్ష నేత కూనంనేని సాంబశివరావు అంబర్ పేట ఎమ్మెల్యే కాలే వెంకటెశంలకు వినతిపత్రాలు అందజేశారు. అసెంబ్లీలో చర్చిస్తామని ఎమ్మెల్యేలు హమి ఇచ్చారు.అనంతరం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో దళిత సంఘాల నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ పియంసి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్ శివలింగం డిబిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు జి నరసింహ లు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చెసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహయాన్ని అందజెస్తామనె హమి నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు బడ్జెట్లో మొక్కుబడిగా నిధులు కేటాయించి చెతులు దులుపుకున్నదని చెప్పారుఎస్సీ ల రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామన్న హమిని సైతం విస్మరించిందన్నారు ఎస్సీ కార్పొరేషన్ ను మాల,మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్ లుగా విభజిస్తామనె హమి పట్టించుకొవడం లేదన్నారు ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించినప్పటికి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చెయడం లేదన్నారు గతంలో ని పెండింగ్ సబ్సిడీ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పేదలకు భూపంపిణి ని అటకెక్కించారని చెప్పారు దాడులకు గురవుతున్నఎస్సీ ఎస్టీ అట్రాసిటి బాధితులకు తక్షణ సహయం, నష్టపరిహారం అందించడం లేదన్నారు పునరావాసం కల్పించడంలేదని 41 సిఆర్పిసి పేరుతో నిందితులకు స్టేషను బెయిల్ ఇస్తుండటంతో దాడులు మరింత పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ, ఎస్టి ల పై దాడులను సమిక్షించి అరికట్టెందుకు ఎస్సీ,ఎస్టి అట్రాసిటి చట్టం ప్రకారం సంవత్సరంలో రెండుసార్లు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగాల్సిన హైపవర్ కమిటి సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు ఎస్సీ ఎస్టీ ఎస్ డిఎఫ్ చట్టం ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయిస్తున్నప్పటికి ఖర్చు అంతంతా మాత్రమేనని చెప్పారు .2024-25 బడ్జెట్ లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 33,127 వేల కోట్లను కేటాయించగా కేవలం 9,824 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. ఖర్చు 29.7 శాతం మాత్రమే.

దాదాపు పది శాఖలు ఒక్క రూపాయి కూడ ఖర్చు చెసిన పాపానికి పొలేదన్నారు .ఆర్థిక సంవత్సరం ముగిసి మళ్ళీ బడ్జెట్ వస్తున్నప్పటికి ఇంకా 23,303 కోట్లను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చెస్తున్నారని విమర్శించారు ఎస్సీ ఎస్టీల నిధుల కేటాయింపులు సంక్షేమంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని దళిత అభివృద్ధి శాఖకు తక్షణమే మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు మీ సమావేశంలో కేవీపీఎస్ నగర కార్యదర్శి బిట్ర సుబ్బారావు ఎం ఎస్ ఎస్ ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ అరుణ్ కుమార్ మహేందర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్లో చేనేత , పవర్లూమ్ రంగాలకు 2000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలి

**ఆయా రంగాలపై ఆధారపడ్డ కార్మికులకు ఉపాధి కల్పించాలి**

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి**



హైదరాబాద్,మార్చి17(వుదయం ప్రతినిధి): చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు ,%జ×ఖ% పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, ఉపాధ్యక్షులు కోడం రమణ , చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ బృందం నాయకులు అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను వేములవాడ శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారితో కలిసి రాష్ట్రంలో చేనేత , పవర్లూమ్ రంగాల అభివృద్ధికి బడ్జెట్లో 2000 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్లోని అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సీఎంకు వారు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు , పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత , పవర్లూమ్ పరిశ్రమలలో నెలకొన్న సంక్షోభం వలన రాష్ట్రంలో 15 నెలల కాలంలోనే సరైన ఉపాధి లేక దాదాపు 30 మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారని రాష్ట్రంలో నేతన్నల ఆత్మహత్యలు నివారించి చేనేత , పవర్లూమ్ రంగాలపై ఆధారపడి పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించాలన్నా ప్రభుత్వం బడ్జెట్ లో 2000 కోట్ల రూపాయలు కేటాయిస్తేనే అది సాధ్యమవుతుంది అన్నారు.

సిరిసిల్లాలో పవర్లూమ్ కార్మికుల ఉపాధి కల్పనలో భాగంగా ఇప్పటికే షెడ్ల నిర్మాణం పూర్తయిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని పూర్తిచేసి కార్మికులకు అందించాలని , కార్మికులకు రావాల్సిన 2023 సంవత్సరం 10% యారన్ సబ్సిడీ డబ్బులు 9 కోట్ల రూపాయలను వెంటనే కార్మికులకు అందించాలని , కార్మికుల ఉపాధి కోసం ప్రభుత్వం ఉత్పత్తి చేయిస్తున్న మహిళా పొదుపు సంఘాల మహిళలకు అందించే చేరుల వస్త్రానికి కార్మికులకు రోజుకు 1000 /- రూపాయల వేతనం వచ్చే విధంగా కూలీ నిర్ణయించి ఇవ్వాలని , సిరిసిల్లలో పవర్లూమ్ పరిశ్రమలకు సంబంధించి సెస్ సంస్థ విధించిన బ్యాక్ బిల్డింగ్ అదనపు విద్యుత్తు చార్జీలు 30 కోట్ల రూపాయలను రద్దు చేయాలని , కుటీర పరిశ్రమ ఆసాములకు 10 హెచ్.పీల వరకు ఉచిత విద్యుత్ అందించాలని అదేవిధంగా టెక్స్ టైల్ పార్కులో విద్యుత్తు భారంతో మూతపడిన పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా 50% విద్యుత్ రాయితీ అందించాలని , చేనేత , పవర్లూమ్ రంగాలకు సంబంధించి అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో చేనేత , పవర్లూమ్ పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నా కార్మికులకు ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు రావాలన్నా ప్రభుత్వం తప్పకుండా బడ్జెట్ లో 2000 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని లేకుంటే రాష్ట్రంలోని చేనేత , పవర్లూమ్ కార్మికులందరితో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేస్తున్నారు...

**మున్సిపల్ ఆదాయానికి గండి...**

**బాధ్యులపై చర్యలకు ప్రజావాణి లో ఫిర్యాదు...**



జగిత్యాల మార్చి 17 (వుదయం ప్రతినిధి) గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని అప్పటి నుంచి మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టిన దీనికి ఈ నెల మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు తెచ్చుకొని సక్రమ నిర్మాణంగా మార్చే ప్రయత్నం చేస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే యువకుడు జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదులో కోరారు ధర్మపురి రోడ్డులో 1వ వార్డులో సర్వే నెం 62 లో ఏనుగుల రాజమల్లయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే 10సంవత్సరాల క్రితమే మూడు అంతస్తుల భవనాన్ని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించారని పేర్కొన్నారు అప్పటికే రోడ్డును కొద్దిమెర ఆక్రమించి నిర్మాణం చేపట్టాడని పేర్కొన్నారు ఆనాటి నుంచి ఈ మూడు అంతస్తులో కుటుంబాలు దుకాణాలు నడుస్తున్నాయని ఇదివరకే నిర్మించి ఉన్న భవనానికి ఈ నెల మార్చి 1 న నూతన భవన నిర్మాణ అనుమతులను జగిత్యాల మున్సిపల్ ఇచ్చిందని పేర్కొన్నారు పదేండ్లుగా కొత్త ఇంటి నిర్మాణంపై మున్సిపల్ ఇంటి పన్ను చెల్లించకుండా ఇప్పటికి పాత ఇంటి పన్నును చెల్లిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టారని పేర్కొన్నారు ప్రభుత్వాన్ని మోసం చేసి రోడ్డును ఆక్రమించిన రాజమల్లయ్య పై అవినీతి కి పాల్పడిన మున్సిపల్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరారు అలాగే ఈ అక్రమ నిర్మాణంలో ముందున్న షటర్ లను పిల్లర్లతో కాకుండా నిర్మాణం చేశాడని అనుకోని ప్రమాదం జరిగితే పక్కనే ఉన్న మా ఇంటికి ముప్పు వాటిల్లి ఇంట్లోని మా కుటుంబ సభ్యుల ప్రాణాలకు ప్రమాదం గా ఉందని తక్షణమే చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు లో జిల్లా కలెక్టర్ ను కోరగా సంబంధిత అధికారులుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అధికారులను అవినీతికి ప్రేరేపించి త్రప్పుదోవ పట్టించిన ఏనుగుల రాజమల్లయ్య పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ అదేశించారని భగవాన్ రాజ్ తెలిపారు

# గూడెం వారి వివాహ విందుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి..






సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ మార్చి17(వుదయం ప్రతినిధి): పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఐజి సత్యనారాయణ, రోహిన్ రెడ్డి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయ నూతన కార్యవర్గ ఏర్పాటు...

మెట్ పల్లి మార్చి 17 (వుదయం విలేఖరి) మెట్పల్లి అయ్యప్ప దేవాలయ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అయ్యప్ప ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆశీస్సులతో నూతన కార్య నిర్వహణక అధ్యక్షులుగా గంగుల వివేక్ నూతన అధ్యక్షులుగా దొమ్మాటి ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులుగా అంకం భరత్ కుమార్ కార్యదర్శిగా ఉజగిరి శ్రీనివాస్ సహాయ కార్యదర్శిగా చీలమంతుల శివ కోశాధికారిగా బండారి మారుతి కార్యవర్గ


మెటుపల్లి అయ్యప్ప దేవాలయం. మెట్టుపల్లి.

సభ్యులుగా బుర్ర ప్రసాద్ గౌడ్ డాక్టర్ లక్ష్మణ్ వాల్గోట్ నరేష్ శివ శ్రీనివాస్ నత్తి నర్సయ్య చేపూరి రాము దేవనపల్లి గణేష్ నారోజు కిరణ్ చెట్లపల్లి దేవేందర్ గౌడ్ మణిదీప్ పుల్ల చిన్నయ్య గౌడ్ బి శరత్ రావు లను ఎన్నుకోగా ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మంత్రి అంజయ్య గురుస్వామి కోట బుచ్చి గంగాధర్ కూన గోవర్ధన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి మహాజన్ నర్సింలు విచ్చేశారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ అభినందించారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు

# కష్టపడి పనిచేసిన వారే ఉన్నత స్థానంలో ఉంటారు

**.. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



నిజాంసాగర్, మార్చి 17( వు దయం ప్రతినిధి ): పోలీసు శాఖలో కష్టపడి పనిచేసిన వారికి ఉన్నత ఉద్యోగాలు లభిస్తాయని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. నూతనంగా పోలీసు కొలువులు సాధించిన వారు తమ విధుల పట్ల నిబద్ధతగా పనిచేయాలని కోరారు. సోమవారం నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. మండలంలోని గ్రామాల జనాభా.. క్రైంరేటు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఎస్పీ వెంట డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రాజేష్, ఎస్సై శివకుమార్, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

# నిరుపేదలకు పెన్నిధి సీఎం సహాయ నిధి...

**: బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్**



కుత్బుల్లాపూర్, మార్చి 17,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మంజూరు చేయించిన 37,500/- రూపాయల విలువగల "సీఎం సహాయనిధి" చెక్కు ను శివాని, ( రామచంద్రం) లబ్దిదారులకు ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయనిధి గొప్ప వరం అని, అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవి కాంత్, ఉద్యమ నాయకులు రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలకు కలర్లు వేయించాలి...

**మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పణ..**



మెట్ పల్లి మార్చ్ 17 (వుదయం విలేకరి) ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి జరగనున్న సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో గల ఆరు అంబేద్కర్ విగ్రహాలకు కలర్లు వేయించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కు కోరుట్ల నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు బర్ల సాయన్న ఉపాధ్యక్షులు బాల్క శంకర్రావు బడే లక్ష్మణ్ లు వినతి పత్రం అందజేశారు

## మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో ఇద్దరు నిందితులు...

**రెండు నెలల జైలు శిక్ష ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానా...**

మెట్ పల్లి మార్చి 17 (వుదయం విలేఖరి) మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఇట్లా సూరి (21) కొమిరి నరేష్ (20) అనే ఇద్దరు యువకులు మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో నిందితులకు రెండు నెలల జైలు శిక్ష ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ సోమవారం తీర్పునిచ్చారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల మార్చి 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ 40 నిధులు లక్షల రూపాయలతో నెహ్రూ విగ్రహం నుండి ఏగువ రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు అనంతరం స్థానిక రైతులు పంట పొలాలకు నీటి ఇబ్బంది ఉందని తెలుపగా వెంటనే ఇట్టి విషయంపై ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జువ్వాడి నర్సింగరావు ను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి పాక్స్ చైర్మన్ చింతకుంట సాయి రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుదీర్ సీనియర్ నాయకులు చింతకుంట సంజీవ్ రెడ్డి నగునూరు గంగాధర్ గడ్డం హన్మక్క ఏనుగుందుల పద్మ తాటికొండ విష్ణు ఏలేటి పుల్లారెడ్డి బక్కన్న కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

